పటిష్టంగా నాగార్జున సాగర్ డ్యామ్

- రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ

నాగార్జునసాగర్ డ్యామ్‌ను పరిశీలిస్తున్న రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ

నందికొండ, మే 16 : నాగార్జునసాగర్ డ్యామ్ మొయింటెనెన్స్ పనులను ఎన్నెస్పీ అధికారులు పూర్తి చేసి వర్షాకాలానికి పటిష్టంగా సిద్ధం చేశారని రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ అన్నారు. వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో నాగార్జునసాగర్ డ్యామ్‌ను గురువారం ఆయన సందర్శించారు. సాగర్ డ్యామ్, క్రస్ట్ గేట్లు, ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీరు, డ్యామ్‌కు చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. ప్రాజెక్టులో నీరు డెడ్ స్టోరేజీకి చేరడంతో ఉన్న నీటిని ఏవిధంగా వినియోగించాలి, టెయిల్‌పాండ్ నీటిని అనుమతులు లేకుండా ఆంధ్రా అధికారులు వాడుకోవడం, స్పిల్‌వే పనుల పూర్తిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం ప్రారంభం కానుండడంతో డ్యామ్ నిర్వహణ పనులు త్వరగా పూర్తి చేసి రానున్న వరదలకు సిద్ధంగా ఉంచాలన్నారు. రిజర్వాయర్‌లో నీటి వాడకంపై అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు హిల్‌కాలనీ విజయవిహార్‌లో ఆయనకు ఎన్నెస్పీ సీఈ అజయ్‌కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆయన వెంట ఏఈలు కృష్ణయ్య, సత్యనారాయణ, భిక్షం ఉన్నారు.

పట్టభద్రుల ఎన్నికలకు 28 పోలింగ్ స్టేషన్లు : ఆర్డీఓ

మిర్యాలగూడ, మే 16 : ఈనెల 27న జరగనున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా 28 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ శ్రీనివాస్ రావు తెలిపారు. స్థానికంగా గురువారం ఆయన మాట్లాడుతూ మాడ్గులపల్లి-2, వేములపల్లి-1, మిర్యాలగూడ-13, దామరచర్ల-2, అడవిదేవులపల్లి-1, నిడమనూరు-2, త్రిపురారం-2, తిరుమలగిరి(సాగర్) -2, హాలియా -2, పెద్దవూర-2 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం ఓటర్లు 24,211 మంది కాగా పురుషులు 15,768, స్త్రీలు 8,443 మంది ఉన్నట్లు తెలిపారు. ఎన్నికలో 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు తెలిపారు.

సాంకేతికతతో సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి

- ఎఫ్‌సీఐ డివిజనల్ మేనేజర్ సుశీల్‌కుమార్‌సింగ్

కొత్త సిబ్బందితో ఎఫ్‌సీఐ డివిజనల్ మేనేజర్ సుశీల్‌కుమార్‌సింగ్

నీలగిరి, మే16 సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ సంస్థ అభివృద్ధికి పాటు పడాలని ఎఫ్‌సీఐ డివిజనల్ మేనేజర్ సుశీల్‌కుమార్‌సింగ్ అన్నారు. స్థానిక ఎఫ్‌సీఐలో కొత్తగా ఉద్యోగంలో చేరిన ఏడుగురికి క్షేత్ర స్థాయి శిక్షణకు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అవగాహన చేసుకొని సంస్థ పురోగతికి తోడ్పడాలన్నారు. కొత్త బ్యాకు రెండు వారాల పాటు సంస్థ ప్ర ధాన విభాగాలైన ప్రొక్యూరమెంట్, స్టోరేజ్, కాంటాక్ట్స్ వంటి వాటితో పాటు ఇతర విభాగాల గురించి సమగ్ర అవగాహన పొందే వి ధంగా శిక్షణ ఇస్తామన్నారు. సంస్థ గోదాముల్లో నాణ్యత నియంత్రణ, డిపో కార్యక్రమాల గురించి కూడా అవగాహన కల్పిస్తామని వివరించారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, ఉద్యోగులు ఆజయ్, ముకేశ్, లచ్చీరాం, గిరిష్మ, పాల్, లక్ష్మీపార్వతి, లలిత యూనియన్ ప్రతినిధి సతీశ్ రెడ్డి పాల్గొన్నారు

అంగోతుతండా హత్య కేసును ఛేదించిన పోలీసులు

- సోదరుడి కుమారుడే నిందితుడు

కొండమల్లేపల్లి, మే 16: ఈ నెల 8న మండలంలోని అంగోతుతండాలో జరిగిన అంగోతు జగ్రు హత్య కేసును పోలీసులు ఛేదించారు. కేసుకు సంబంధించిన వివరాలను దేవరకొండ డీఎస్పీ గిరిబాబు గురువారం వెల్లడించారు. ఇటీవల జరిగిన ఓ శుభ కార్యంలో అంగోతు జగ్రు అతడి సోదరుడి కుమారుడు అంగోతు బాలును చిన్న తగాదా విషయంలో కొట్టాడు. అలాగే ఇద్దరి కుటుంబాల మధ్య పొలం గెట్టు పంచాయితీ సైతం ఉంది. ఈ నేపథ్యంలో బాలు బాబాయి కుమారుడైన బాలుడు(మైనర్) సాయంతో జగ్రును హతమార్చాలని కుట్రపన్నారు. ఈ క్రమంలో కొండమల్లేపల్లి పశువుల సంతలో రెండు గొడ్డళ్లు కొనుగోలు చేశారు. జగ్రుకు హత్యకు పథకం రచించిన బాలు మైనర్ బాలుడితో కలిసి ఈ నెల 8న ఇంటి ముందు మంచంపై నిద్రిస్తున్న గొడ్డళ్లతో తలపై విచక్షణా రహితంగా దాడి చేయడంతో జగ్రు అక్కడికక్కడే మృతి చెందాడు.

ఉవిచారణలో భాగంగా కొండమల్లేపల్లిలో బాలును అదుపులోకి తీసుకోగా తేజ సాయంతో హతమార్చినట్లు అంగీకరించినట్లు తెలిపారు. నిందితుడు బాలును రిమాండ్‌ను తరలించినట్లు చెప్పా రు. నిందితుడి నుంచి పల్సర్ బైక్, సెల్ ఫోన్, రెండు గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును ఛేదించిన సీఐ ధునుంజయగౌడ్, ఎస్ఐలు రాంమ్మూర్తి, నర్సింహ, క్రైమ్ సిబ్బందిని అభినందించారు.

కాంగ్రెస్‌ను చీదరించుకుంటున్న ప్రజలు

- బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

నల్లగొండ రూరల్,మే 16: అబద్ధాల పునాదుల మీద రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని, ప్రజలు ఆ పార్టీని ఛీ కొడుతున్నారని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నా రు. పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో బీజేపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో పాల్గొని అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ చూసిన కాలిపోయిన మోటార్లు, ఎండిపోయిన కాల్వలు, ఎండి పోయిన పంట పొలాలు దర్శన మిస్తున్నాయన్నారు. సమావేశంలో బీజేపీ నల్లగొండ- వరంగల్-ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి, మాదగోని శ్రీనివాస్‌గౌడ్, సైదిరెడ్డి, నాగం వర్షిత్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, గోలి మధుసూదన్‌రెడ్డి, పిల్లి రామారాజు తదితరులు పాల్గొన్నారు.

పాములపాడులో మెగా వైద్య శిబిరం

ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడుతున్న వైద్యులు

మాడ్గులపల్లి, మే 16: ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్, ఇమ్మానియేల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పాములపాడు గ్రామంలో గురువారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన సుమారు 500 మందికి రక్త పరీక్షలు, బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. అలాగే అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందచేయడంతోపాటు ఎక్స్‌రే, ఈసీజీ వంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు జితేంద్ర, ప్రమోద్, సంధ్యారాణి, మనోజ్ఞ, వికాస్, ల్యాబ్ టెక్నిషియన్స్, క్యాంప్ మేనేజర్ జంగా, జయరాజ్, సముయేల్, సోలోమోన్, స్వామి, జానకీరామ్, సన, ఆనంద్‌కుమార్, జెస్సికుమార్, తిమోతి, దేవరాజు, ప్రసన్నకుమర్ తపాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

- కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

చందంపేట, మే 16 : నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక, విద్యావంతుడు రాకేశ్‌రెడ్డిని గెలిపించాలన్నారు. పట్టభద్రులను ప్రతి ఒక్కరినీ కలిసి రాకేశ్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ మాధవరం సునీతా జనార్దన్‌రావు, వైస్ ఎంపీపీ సుభాశ్‌గౌడ్, పార్టీ మండలాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, వల్లపురెడ్డి, దస్రూనాయక్, తిరుపతయ్య, నాయకులు ఆంజనేయులు, గిరిధర్, శ్రీనివాస్‌గౌడ్, లింగారెడ్డి, లోక్యానాయక్, రాజు, కృష్ణ, తులసీరాం, బాలు, ప్రసాద్, రాజేశ్, రవికుమార్, సత్యనారాయణ, మురళి, జమీర్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- నందికొండలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

పైలాన్‌కాలనీలో రోడ్డు నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

నందికొండ, మే 16 : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నందికొండ మున్సిపాలిటీ పైలాన్‌కాలనీలోని పోలీస్ గ్రౌండ్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్ రమేశ్ జీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం పూటకో మాట మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. రైతులకు పండించి పంటలకు కాకుండా సన్న బియ్యానికే సబ్సిడీ ఇస్తామని చెప్పడం, రైతులు పండించిన పంటలు ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను కాంగ్రెస్ అమలు చేయలేక ప్రజలను మోసం చేస్తుందన్నారు. కార్యక్రమంలో కోట్ల సైదులు, ముడావత్ లక్ష్మణ్‌నాయక్, చంద్రమౌళినాయక్, మంద శాంతకుమారి, సల్లోజు శేఖరాచారి, సయ్యద్ గౌస్, మహేశ్, దేవన్ల ఏడుకొండలు, యేసు, నజీర్, అంజయ్య, ప్రసాద్, శ్రీను, ముత్తయ్య, సైదు లు పాల్గొన్నారు.

చెత్త సేకరణలో సిబ్బందికి సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్

మున్సిపల్ డ్రైవర్ల సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్

నీలగిరి, మే 16 : వచ్చేది వానకాలం కావడం వల్ల వీధుల్లో చెట్లు, చెత్త మురుగు కాల్వల్లో పేరుకపోయి వీధులన్నీ బురదమయయ్యే అవకాశం ఉన్నందున వాహనాల డ్రైవర్లుపారిశుధ్య కార్మికులకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ సూచించారు. గురువారం తెల్లవారుజామున మున్సిపల్ వాహనాల డ్రైవర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. వీధుల వెంట వాహనాలు వెళ్లే సమయంలో ఇంట్లోలో చెత్తతో పాటు వీధుల్లో ఉండే చెత్తను కూడా కార్మికులు తీసేటప్పుడు వారికి సహకారిగా ఉండాలన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గులాం ముర్తుజావలీ, నాగరాజు, శ్రీనివాస్ ఉన్నారు.

అనుమతి లేకుండా మట్టి తరలిస్తే చర్యలు : డీఈఈ శ్రీనివాసులు

నల్లగొండ రూరల్, మే 16 : దండంపల్లి గ్రామ సమీపంలో ఉన్న బ్రాహ్మణ వెల్లంల కాల్వ మట్టిని కొందరు అక్రమంగా తరలించి అమ్ముకుంటున్నట్లు ఈనెల 15న నమస్తే తెలంగాణ లో కథనం ప్రచురితమైంది. దాంతో ఇరిగేషన్ సబ్ డివిజన్ -4 డీఈఈ శ్రీనివాసులు స్పందించారు. ఎన్నికల విధుల్లో ఉన్నందున మట్టి తరలింపు విషయం మా దృష్టికి రాలేదని, నమస్తే తెలంగాణలో కథనం ద్వారానే మాదృష్టికి వచ్చింది. ఆ ప్రాంతాన్ని పరిశీలించాం, అక్కడ మట్టి తరలించుకుపోయి అమ్ముకున్నదే వాస్తవం. దీనిపై రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాం. కాల్వ వెంట నిఘాను ఏర్పాటు చేసి మట్టిని తరలించే వారిపై కేసులు నమోదు చేస్తాం. మట్టి కావాల్సివారు ఇరిగేషన్ అధికారులు అనుమతులు తీసుకోవాలి.

నకిరేకల్ పెద్ద చెరువులో అక్రమంగా చేపల వేట

- ఒండ్రు నీళ్లు తాగలేక మూగజీవాలు అవస్థలు
- పట్టించుకోని అధికారులు

పెద్ద చెరువులో చేపలు పడుతున్న మత్స్య కార్మికులు

నకిరేకల్, మే 16 : నకిరేకల్ పట్టణకేంద్రంలోని పెద్ద చెరువులో నిషేధిత వలలతో అక్రమంగా చేపల వేట కొనసాగిస్తున్నారు. ఈ పెద్ద చెరువును గతంలో రూ. 6 కోట్లతో మినీ ట్యాంక్ బండ్‌గా మార్చి పూడిక తీశారు. నీరు తక్కువగా ఉండడంతో అనుమతులు లేకుండా చేపలు పట్టడంతో నీళ్లు మురుగుగా మారి తాగే పరిస్థితి లేకుండా పోయింది. పట్టణానికి సమీపంగా ఉండడంతో రోజూ 3 నుంచి 5 వేల మూగజీవాలకు ఈ పెద్ద చెరువు నీరే ఆధారం. ఇరిగేషన్, రెవెన్యూ, మత్స్యశాఖ నుంచి అనుమతులు తీసుకోకుండా చెరువులో చేపలు పడుతున్నారు. అంతేకాకుండా మూసీనది లాంటి ప్రాజెక్టుల్లో కూడా నిషేధించిన పాండ్ల వలలతో చేపలు పడుతున్నారు. ఈక్రమంలో ఒండ్రు మట్టితో నీళ్లు బురదగా మారడంతో నీళ్లు తాగలేక మూగజీవాలు వెనుదిరిగాయి. పాండ్లతో లాగేసరికి చెరువు మొత్తం ఒండ్రు మట్టితో మురుగుగా మారాయి.

అధికారులు ఏమంటున్నారంటే..

చేపల వేట అనుమతి విషయమై నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్యను వివరణ కోరగా ' పెద్ద చెరువులో చేపలు పట్టేందుకు అనుమతితో మాకు సంబంధం లేదు. ఇరిగేషన్ అధికారులను అడగండి అని తెలిపారు. ఇరిగేషన్ ఏఈ పాండునాయక్‌ను వివరణ కోరగా ' చేపలు పట్టే విషయం మాకు తెలియదు.. మా దగ్గర ఎప్పుడు అనుమతి తీసుకోలేదు. ఇష్టమొచ్చినట్లు చేసుకుంటూ వెళ్తారు. చేపలు పట్టే క్రమంలో చెరువులో ఇరుక్కుంటే ఇబ్బంది అవుతుందని చాలా సార్లు చెప్పాను. అయినా వినిపించుకోవట్లేదు. సిబ్బందిని పెద్దచెరువు దగ్గరకి పంపిస్తాను. అనుమతి గురించి ఒకసారి మత్స్యశాఖ వాళ్లను అడగండి'అని సూచించారు. మత్స్య శాఖ జిల్లా అభివృద్ధి అధికారి మొలుగూరి వెంకయ్యను వివరణ కోరగా...పెద్ద చెరువులో చేపలు పట్టేందుకు మా దగ్గర వాళ్లు డబ్బులు కట్టలేదు.. ఎలాంటి అనుమతి తీసుకోలేదు.. రేపు లేదా ఎల్లుండి గాని వచ్చి అనుమతి తీసుకుంటామని చెప్పారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు : ఆర్డీఓ

- తక్కెళ్లపాడులో ఇసుక డంప్‌లు సీజ్

ఇసుక డంప్ సీజ్ చేసి మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, మైనింగ్ ఏడీ జాకబ్

మిర్యాలగూడ, మే 16 : ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు హెచ్చరించారు. మండలంలోని తక్కెళ్లపాడు గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన సు మారు 8-10 డంప్‌ల ఇసుక (160 ట్రిప్‌లు)ను మైనింగ్ ఏడీ జాకబ్‌తో కలిసి డంప్‌ను గుర్తించి సీజ్ చేశారు. అనంతరం అక్రమార్కులపై కేసులు నమోదు చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతి లేకుండా ఇసుకను తరలించినా డంప్ చేసినా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమార్కులపై వాల్టా చట్టం కింద కేసు నమోదు చేస్తామన్నారు. వారి వెంట తాసీల్దార్ హరిబాబు, రూరల్ ఎస్ఐ నరేశ్,ఆర్ఐలు సత్యనారాయణ, రామకృష్ణ ఉన్నారు.

తాసీల్దార్ కార్యాలయంలో తల్లీకుమార్తెల ఆత్మహత్యాయత్నం

- అడ్డుకున్న పోలీసులు, అధికారులు
- భర్త ఆస్తి తమ పేరుమీద చేయడం లేదని ఆరోపణ

ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న తల్లీ కూతుర్లను అడ్డుకుంటున్న పోలీసులు

శాలిగౌరారం, మే 16 : తన భర్త పేరుమీద ఉన్న భూమిని తమకు కాకుండా మొదటి భార్య సంబంధీకుల పేరుతో రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆరోపిస్తూ తాసీల్దార్ కార్యాలయంలో తల్లీ కూతుర్లు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. శాలిగౌరారం మండలంలోని తక్కెళ్లపహాడ్ గ్రామానికి చెందిన పులిగిళ్ల బాలయ్యకు నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన శిరీషతో వివాహం జరిగింది. కూతురు పుట్టిన తర్వాత 2004లో శిరీష మృతి చెందింది. దాంతో బాలయ్య శాలిగౌరారం మండలం తక్కెళ్లపహాడ్ గ్రామానికి చెందిన అన్నపూర్ణను 2005లో రెండో వివాహం చేసుకున్నాడు. అన్నపూర్ణకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. బాలయ్య పేరుమీద 30 గుంటల భూమి ఉండగా.. అందులో 10 గుంటలను మొదటి భార్య కూతురు అఖిల పేరు మీద, మరో 10 గుంటలు తన అక్క పేరు మీద రిజిస్ట్రేషన్ చేసేందుకు గత నెల 19న స్లాట్ బుక్ చేయగా 20న సమయం ఇచ్చారు. విషయం తెలుసుకున్న రెండో భార్య అన్నపూర్ణ సదరు రిజిస్ట్రేషన్‌ను ఆపాలని పోలీసులకు, తాసీల్దార్‌కు ఫిర్యాదు చేసింది. దాంతో పాటు నకిరేకల్ కోర్టులో సైతం కేసు వేసింది. ఈ విషయమై పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకోవాలని చెప్పిన తాసీల్దార్ కొంత సమయం ఇచ్చారు. అయినా బాలయ్య వినిపించుకోకుండా తన భూమిని రిజిస్ట్రేషన్ చేసేందుకు గురువారం సాయంత్రం తాసీల్దార్ కార్యాలయానికి వచ్చాడు. విషయం తెలుసుకున్న రెండో భార్య అన్నపూర్ణ, ఆమె కూతరు తాసీల్దార్ కార్యాలయానికి వచ్చారు.

భూమి రిజిస్ట్రేషన్‌ను ఆపాలని కోరుతూ తమ వెంట బాటిల్‌లో తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకోవడానికి ప్రయత్నించారు. అక్కడే ఉన్న పోలీసులు, అధికారులు వారిని అడ్డుకొని ఆ ప్రయత్నాన్ని విరమింపజేశారు. విషయం తెలుసుకున్న స్థానికులు బాలయ్యపై దాడి చేయడంతో అతడికి గాయాలయ్యాయి. ఈ విషయమై తాసీల్దార్ అన్వర్ హుస్సేన్‌ను వివరణ కోరగా బాలయ్య తన భూమిని ఇతరుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసేందుకు స్లాట్ బుక్ చేశాడని తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్‌ను ఆపి, విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపినట్లు చెప్పారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తులు

డిండి, మే 16 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ(ఐటీఐ)లో మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్పీ లక్ష్మణస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కోప, డ్రాట్స్‌మెన్ సివిల్, ఎలక్ట్రీషియన్, స్టెనోగ్రఫీ(ఇంగ్లిష్), వెల్డర్ ట్రేడ్‌ల్లో చేరగోరే విద్యార్థులు ఎనిమిది, పదోతరగతి ఉత్తీర్ణులై 14 ఏండ్ల వయస్సు నిండినవారు అడ్మిషన్ కోసం ఈనెల 16 నుంచి జూన్ 10వ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కొరకు ఫోన్ నంబర్ ఎస్ఎస్సీ మెమో, 4 నుంచి 10వ తరగతి వరకు బోనఫైడ్, కుల ధ్రువీకరణ పత్రం, ఈ-మెయిల్ ఐడీ, ఫొటో, ఆధార్‌కార్డు, ఆన్‌లైన్ దరఖాస్తు వెరిఫికేషన్ కోసంరూ.100లు చెల్లించి ఇంటర్‌నెట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

డిండి ప్రాజెక్టులో గుర్తు తెలియని మహిళా మృతదేహం

డిండి, మే 16 : డిండి ప్రాజెక్టు నీటిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు.డిండి ప్రాజెక్టు నీటిలో తేలియాడుతున్న మహిళ శవాన్ని గుర్తించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని బయటకు తీసి స్థానిక పంచాయతీ కార్యదర్శి గోరటి జంగయ్య ఫిర్యాదు మేరకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మహిళ వయస్సు సుమారు 50 సంవత్సరాలు ఉంటుందని, ఎరుపురంగు చీరె, ఆకుపచ్చ జాకెట్ ధరించి ఉన్నట్లు చెప్పారు. వివరాలు తెలిసిన వారు సీఐ సెల్ నంబర్ 8712670155, ఎస్ఐ సెల్ నంబర్ 8712670223కు సమాచారం అందించాలని ఎస్ఐ రాజు సూచించారు.

ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి

వేములపల్లి, మే 16: మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన దేవరకొండ శ్రీనుకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో, లారీ ప్రమాదంలో గాయపడిన జెర్రిపోతుల స్టాలిన్‌కు గాయాలయ్యాయి. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, గ్రామ మాజీ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి గురువారం వారి పరామర్శించి చేరో రూ.6 వేలు అందజేశారు. అలాగే గ్రామ అంబేద్కర్ యూత్ సభ్యుడు శ్రీనుకు రూ.1 0వేలు అందచేశారు. కార్యక్రమంలో రెముడాల సతీశ్, వల్లమల్ల పరమేశ్, పుట్టల మాదేశ్, ఈట నాగరాజు, జెర్రిపోతుల తిరుమలేశ్, దశరథ, సురేందర్, ప్రవీణ్, వెంకట్, సతీశ్, శంకర్ పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్)లో..

తిరుమలగిరి (సాగర్) :ఆర్థిక సాయం అందచేస్తున్ననాసర్‌రెడ్డి

తిరుమలగిరి(సాగర్) : ఇటీవల ఈదురు గాలులకు మండల కేంద్రంలోని జిల్లా ఉషా ఇంటి పైకప్పు లేచిపోయి ఇబ్బందులు పడుతున్నది. పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్‌రెడ్డి ఉషా కుటుంబానికి రూ.5 వేలు అందజేశారు. మాజీ సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్ రెడ్డి, నాయకులు పిట్టల కృష్ణ, షేక్ సుభాని, శాగం సైదిరెడ్డి, నాగెండ్ల భాస్కర్‌రెడ్డి, శాగం గోపి, శివాచారి, రాము, సతీశ్, వెంకటయ్య, శంకర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : సీఐటీయూ

నిడమనూరు, మే 16 : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి పోలె సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 19 నుంచి రెండ్రోజుల పాటు హైదరాబాద్‌లో జరుగనున్న మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలన్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేశ్, సీఐటీయూ మండల కన్వీనర్ కొమాండ్ల గుర్వయ్య పాల్గొన్నారు.

పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం

- ప్రైవేటు దుకాణంలో దర్శనమిస్తున్న ఉత్తరాల మూట



ఓ దుకాణంలో గోనె సంచిలో నిర్లక్ష్యంగా పడేసి పోస్టల్ ఉత్తరాలు

కొండమల్లేపల్లి, మే 16 : పట్టణంలోని తపాలా కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యంతో పోస్టల్ శాఖ ద్వారా వచ్చిన వివిధ రకాల కార్డులు, చెక్కులను వినియోగదారులకు పంచకుండా నెలలుగా కొద్ది తపాలా కార్యాలయంలోనే ఉంచుతున్నారు. విని యోగదారుల ఇంటికి వెళ్లి ఇవ్వాల్సిన ఉత్తరాలను విని యోగదారుడు వచ్చి అడిగితేనే అందజేస్తున్నారు. ఉత్తరాలు ఎందుకు ఇవ్వలేదని విని యోగదారులు తపాలా అధికారిని అడిగితే సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెపుతారని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని నెలలు క్రితం వచ్చిన వివిధ రకాల సేవల కార్డులను సంచిలో మూట కట్టి రెండ్రోజుల క్రితం కార్యాలయానికి సమీపంలో గల ప్రైవేట్ దుకాణంలో ఉంచారు. పరిశీలించి ఓ యువకుడు మూటను ఫొటో తీసి గురువారం నమస్తే తెలంగాణకు పంపారు. అంతేకాకుండా ఉత్తరాలు, సేవల కార్డులు కొన్ని రోజులు ఉంచి ఊరి బయట తీసుకెళ్లి తగుల బెడుతున్నారని పలువుర